

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 8 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# చిట్యాల పట్టణ అభివృద్ధికి సహకరిస్తా

- మహిళలను కోటీశ్వరులను చేయటమే లక్ష్యం
- పట్టణానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు
- చిట్యాలలో  మంత్రి సీతక్క రోడ్ షో



**చిట్యాల,మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శనివారం ఆమె చిట్యాలకు విచ్చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం డిసిసి అధ్యక్షుడు ఉన్న కైలాష్ నేతతో కలిసి ఆమె రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఆమె పట్టణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... చిట్యాల పట్టణానికి తన ద్వారా అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో సాగేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని చిట్యాల లో మహిళా సంఘానికి రైస్ మిల్లును మంజూరు చేస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. చిట్యాలకు ప్రస్తుతం కేటాయించిన ఇండ్లతోపాటు మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే ఎంపీ తో పాటు మంత్రులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని చిట్యాల పట్టణం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులకు ఓటువేసిగెలిపించాలని ఆమెవిజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సహకారంతో చిట్యాల పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ కాంగ్రెస్ కు కాకుండా ఇతర పార్టీలకు ఓటు వేస్తే అది మోరీలో వేసినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పందిరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## రోడ్ విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులందరికీ అండగా నిలుస్తాం

### రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** శనివారం రోజు యాదగిరిగుట్ట లో జరిగిన కార్నర్ మీటింగ్లో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు శ్రీ డాక్టర్లక్ష్మణ్  మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణంలో అభివృద్ధి పేరుతో విధ్వం సం సృష్టించారని, బ్రిడ్జి నిర్మాణంతో ఊరు ను రెండుగా విభజించారని, రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయి ఉపాధి కోల్పోయారని విమర్శించారు. భారతీయ జనతా పార్టీని 10 కి 10 వాటిలో గెలిపించి మున్సిపల్ లో బిజెపి చైర్మన్ అవకాశం ఇస్తే 100 రోజుల్లో బ్రిడ్జిని తీసేస్తామని, అభివృద్ధిలో ఇబ్బంది పడిన బాధితులు అందరికీ న్యాయం చేస్తామని.. దేశంలోని మున్సిపల్ అన్ని కేవలం కేంద్ర నిధులతో (మిగతావార్త 2వ పేజీలో)

## వార్డుల కోసం పాటుపడే నాయకులను ఎన్నుకోవాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ లు అభివృద్ధి చెందాలంటే వార్డులకోసం పాటుపడే నాయకులని ఎన్నుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ  పరిధిలో డి.ఆర్.డి.ఓ నాగిరెడ్డి, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో తహసిల్దార్ శ్రీనివాస్, కమిషనర్ అంజన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీప్  కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్  ముందుగా ఓటర్లతో తమ ఓటును డబ్బుకు ,మద్యానికి, ఇతరత్ర ప్రలోభాలకు లొంగకుండా నిజయమైన , ఒక మంచి వార్డు మెంబర్ ను  ఎంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కుప్రజాస్వామ్య పునాది అని,ఓటరు గా నమోదు అయిన ప్రతీ ఒక్కరు ఓటు వేయాలన్నారు.ఓటు హక్కు వినియోగం, అవగాహన ర్యాలీలు చేయడం  వలన  మార్పువస్తుందన్నారు.ఇప్పుడు విద్యార్థుల కావొచ్చు కానీ రాబోయే రోజుల్లో విద్యార్థులందరూ  ఓటర్ లు అవుతారన్నారు.ఓటర్లు డబ్బులకు , మద్యానికి ,గిఫ్ట్ లకి,బిర్యానీకి లేక వేరే ఇతర కానుకలలు  ఇచ్చేవారికి (మిగతావార్త 2వ పేజీలో)

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ తనిఖీలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**  జిల్లాలో మున్సిపల్  ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువులు అక్రమంగా సరఫరా కాకుండా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్వయంగా పలు చెక్ పోస్టులు, తనిఖీ కేంద్రాలను పరిశీలించి పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాలు, పట్టణ పరిధుల్లో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.తనిఖీల్లో భాగంగా కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు సహా అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, మద్యం, నగదు, గిఫ్ట్ వస్తువులు తరలిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత వ్యక్తులపైచట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అలాగే ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు ఎట్టి (మిగతావార్త 2వ పేజీలో)

## పేదల సంక్షేమ కోసం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్

### మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**మోత్కూర్, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పాటుపడుతూ ప్రజా పాలన కొనసాగిస్తున్నారని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం రాత్రి మోత్కూర్ పట్టణంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపల్ అడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, 12 వార్డులలో తమ అభ్యర్థులను గెలిపించినట్లయితే మోత్కూర్ అభివృద్ధి కోసం నిధులు తీసుకొచ్చే బాధ్యత తనదన్నారు. తను ఎక్కడికి వెళ్ళినా అక్కడ బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లయితే మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని వివరించారు. మహిళా సంఘాల సభ్యులకు కల్పించిన బీమాతో సుమారు 400 కుటుంబాలకు ప్రయోజనం జరిగిందన్నారు.అభివృద్ధి చేసి చూపే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంకు ఉందన్నారు. రేషన్ కార్డులు, సన్నబియ్యము, రుణమాఫీ, రైతులకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్ 70 వేల  (మిగతావార్త 2వ పేజీలో)

# ఆర్యవైశ్యులకు మున్సిపల్ పీఠం చేజారనుందా..!

**భార్గవ్ మౌనం వెనుక దాగి ఉన్న మర్మమేమి**
**మున్సిపల్ ఎన్నికలలో దక్కని సీట్లు**
**నామినేషన్లను ఉపసంహరించుకున్న భార్య భర్తలు నాగలక్ష్మి, భార్గవ్**
**పట్టణంలో 20 వేల ఓట్లపై ప్రభావంచూపే అవకాశం**
**క్రాస్ ఓటింగ్ జరిగితే బీఆర్ఎస్‌కు అనుకూలం**



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. కౌన్సిలర్ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఒంటెద్దు పోకడలు మున్సిపల్ ఎన్నికలలో గెలుపోటములను ప్రభావితం చూపే అవకాశం ఉందని సీనియర్ రాజకీయనాయ కులుఅభిప్రాయపడుతున్నారు. మున్సిపాలిటీలోని మూడు వార్డులలో తన కుటుంబ సభ్యులతో నామినేషన్ వేయించి మాయని అప్రతిష్టను మూటగట్టుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ తన అనుచరలకే టికెట్లుకట్టబెట్టడంతో అగ్గికి ఆజ్యంపోసినట్లుయింది.ఒకే కుటుంబం నుంచి ఇద్దరు, ముగ్గురు టికెట్ ఆశిస్తున్న లీడర్లను అడ్డుకునేందుకే తన కుటుంబ సభ్యులను రంగం లోకి దింపాల్సి వచ్చిందని ఎమ్మెల్యే అనుచరులు ప్రచారం చేస్తుండగా, ఎమ్మెల్యే మాత్రం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అభ్యర్థులను పోటీనుంచి తప్పుకోమని బెదిరించడంతోనే తన కుటుంబసభ్యులతో నామినేషన్ వేయించాల్సి వచ్చిందని చేసినవ్యాఖ్యలను పట్టణ ప్రజలు విశ్వసించడం లేదు.

**15 వార్డులలో భార్గవ్‌కు తిరుగులేని బలం**

మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికలలోతనఅనుమాయులకు 15 టికెట్లు కావాలని భార్గవ్ పట్టుబట్టారు. ఈ మేరకు నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్, ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సమక్షంలో చర్చలు సైతం జరిగాయి. అయితే ఈ చర్చలకు భార్గవ్ ను అనుమతించకుండా అతని అనుచరులతో చర్చలు జరిపారు. భార్గవ్ ను వదిలిపెట్టి తమవైపు వస్తేనే టికెట్లు ఇస్తానని ఎమ్మెల్యే పట్టుబట్టినట్టు తెలిసింది. ఎమ్మెల్యే ప్రతి పాధన ససేమిరా ఒప్పుకోని భార్గవ్ వర్గం రెబల్స్ గా పోటీ చేయాలని భావించింది. పార్టీప్రయోజనాల దృశ్య హైకమాండ్ పెద్దల నుంచి భార్గవ్ కు తీవ్రమైన ఒత్తిళ్లు వచ్చాయని గుసగుసలు వినిపిస్తున్నాయి .ఈ నేపథ్యంలో నామినేషన్ లు విత్ డ్రా చేసుకునే చివరి రోజు వరకు అభ్యర్థులను ప్రకటించుకుండా హైడ్రా మా నడిపించారు. చివరకు సోషల్ మీడియాలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా వైరల్ అయ్యింది. ఈ జాబితాలో భార్గవ్ వర్గానికి ఏమాత్రం ప్రయార్టీ దక్కలేదు. కాంగ్రెస్ పార్టీలోఅణిచివేతను భరించలేని భార్గవ్ అప్పటి నుంచి సైలెంట య్యారు. భార్గవ్ మౌనం వెనుక దాగివున్న మర్మం ఏమిటనేది అంతు పట్టని రహస్యం.

**మిర్యాలగూడ పట్టణం లో 20 వేలకు పైగా ఆర్యవైశ్య ఓటర్లు..**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద రైస్ ఇండస్ట్రీ గా గుర్తింపు పొందిన మిర్యాలగూడ పట్టణంలో ఆర్యవైశ్య ఓటర్లు సుమారు 20 వేలకు పైగా ఉంటారు, 15 వార్డులలో అభ్యర్థుల గెలుపు ఓటమిలపై ఆర్య వైశ్యులు ప్రభావితం చేస్తారు. అందుకే గతంలో భార్గవ్ ను బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ ను చేసింది. మళ్లీ అదే సామాజిక వర్గానికి చైర్మన్ ఇవ్వాలన్నది ఆర్యవైశ్యుల డిమాండ్, అందుకు విరుద్ధంగా ఎమ్మెల్యే మాత్రం తమ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నూకల వేణుగోపాల్ రెడ్డి భార్యను ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేయించి మరి రంగం లోకి దింపారు. ఈ సంఘటనతో ఆర్య వైశ్యులు ఎమ్మెల్యే కు పూర్తి వ్యతిరేకం గా మారినట్లు తెలుస్తోంది. ఒకవేళ క్రాస్ ఓటింగ్ జరిగితే కాంగ్రెస్ ఓట్లు చీలిపోయేప్రమాదం ఉంది. అప్పుడు అంతిమంగాబీఆర్ఎస్ కు లాభం జరిగే అవకాశాలుమెండుగా ఉన్నాయి. గతఎన్నికలలో బీఆర్ఎస్ కు వ్యతిరేకం గా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి 20వార్డులలో గెలిచారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఏకంగాపాలకవర్గం పైనే ఫోకస్ పెట్టింది. కాంగ్రెస్ లోగ్రూపుల పంచాయితీ తమకు అనుకూ లంగామారుతుందని,వివిధ వర్గాల ప్రజలనుతమవైపు తిప్పుకునేందుకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతుభాస్కర్ రావు, ఆయన కుమారుడు యువ నేత నల్లమోతు సిద్ధార్థ ఎత్తుకు పైఎత్తులు స్తూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలోముందుకుదూసుకుపోతున్నారు. మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి సలహాలు సూచనలతో తనదైన శైలిలో నల్లమోతు సిద్ధార్థ మిర్యాలగూడ గడ్డపై గులాబీ జెండాలు ఎగరవేసేందుకు అహర్నిశలు శ్రమిస్తూ పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తున్నారు.

## రోడ్ విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులందరికీ అండగా నిలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నడుస్తున్నాయి. కాబట్టి బిజెపిని గెలిపించాల్సిన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉటుకూరు అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల వట్టిపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు రాఘవుల నరేందర్, పట్టణ అధ్యక్షుడు కర్ర ప్రవీణ్, 1వ వార్డ్ కంటెస్టింగ్ అభ్యర్థి బోడ రాధ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల కోసం పాటుపడే నాయకులను ఎన్నుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఓటు వేస్తే ఎన్నికల తర్వాత గెలిచిన అభ్యర్థిని వార్డు అభివృద్ధి పై అడిగే హక్కుని కోల్పోతాం అన్నారు.మీ ఇంట్లో లేదా మీరు కలిసి పని చేసే చోట మంచి నాయకులను ఎంచుకోవడం వలన మనవార్డులు అభివృద్ధి చెందుతుందని చర్చించుకోవాలన్నారు.అభ్యర్థులు ఇచ్చే ప్రలోభాలకు లోబడకుండా ఒక మంచి వ్యక్తిని అందరూ మెచ్చే విధంగా ఎంచుకోవాలన్నారు. ఎవరికి ఓటు వేస్తే మనకి ఉపయోగం ఉంటుందని, అవసరానికి ఎవరైతే అందుబాటులో ఉంటారో, ఎవరు అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేసేలా అందరూ కలసిచర్చించుకోవాలన్నారు.ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడంవలన వార్డుల అభివృద్ధిలో ముందు వుంటాయని తెలిపారు.మీరు మీ వార్డులలో కూడా మా ఓటు ని అమ్ముకోము స్వచ్ఛందంగా ఓటు ని వినియోగించుకుంటాం అని బోర్డులు ఏర్పాటు చేయాలి అన్నారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, విద్యార్థులు ,ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ తనిఖీ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ కొలను శివరాం రెడ్డి, ఎస్.ఐ గోపాల్ రావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని ఊకోండి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవంను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతి నిధు లు, అధికారులు పాత్రలను పోషిస్తూ ఆదర్శంగా నిలిచారు. పాఠశాల హెడ్ మాస్టర్ గా కరుణశ్రీ, ముఖ్యమంత్రి (సిఎం)గా చందు, ఎమ్మెల్యే (ఎమ్మె ల్యే) గా రోహిత్,ఎంపీడీఓగా సాహితి, ఎంఈఓగా సాత్విక బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఉపాధ్యాయులుగా శృతి, లహరిక, మనోజ్ఞా, మనస్విని, నిహారిక, శ్రీవల్లి, నవ్యశ్రీలు వ్యవహరించి తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధిక ,ఉపాధ్యాయులు నాగరాజు, రవీందర్, యాద`య్య, నరేష్, స్నేహలత, కృష్ణయ్య, ఉప్పలయ్యలు విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పరిపాలనపై అవగాహన పెంపొందించేందుకు స్వపరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగకరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం తనిఖీ



**రాజపేట,మేజర్ న్యూస్:** మండలం పుట్టగూడెం తండాలోని అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ రాంజీ నాయక్ చౌహాన్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జనన--మరణ రికార్డులు, పిల్లలు మరియు గర్భిణీ తల్లులకు అందిస్తున్న పోషకాహార పంపిణీ వివరాలను అంగన్వాడీ టీచర్ నుండి అడిగితెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడీ పిల్లలకు పలక--బలపాలు పంపిణీ చేసి అక్షరాభ్యాసం నేర్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి తంగెళ్ల అండాలును అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పదవ వార్డు బిజెపిఅభ్యర్థి తంగేళ్ల అండాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు .శుక్రవారం రాత్రి భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పదవ వార్డులో అభ్యర్థి , ఆమె కుమారుడు తంగెళ్ల సతీష్‌తో కలిసి ఇంటింటికి తిరుగుతూవిస్తృత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి అభ్యర్థి తంగేళ్ల అండాలునుఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో నాయకులు డబ్బికార్ సాహెష్ ,చిక్క కృష్ణ , నాయకులు ,కార్యకర్తలుపాల్గొన్నారు.

## నీటి పైపులను పరిశీలించిన భరత్



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని ఐదవ వార్డులో నీటి పైప్లైన్ ని నీటి సమస్యలను దగ్గర ఉండి శనివారం నాడు పర్యవేక్షించిన నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ . అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వచ్చేది ఎండాకాలం కాబట్టి ప్రజలకు నీటి సదుపాయం కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఎవరు నీళ్లు రావట్లేదని ఇబ్బంది పడకుండా చూస్తున్నావ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ మెంబర్ మంద ఉమా గిరి, ఏడవ వార్డు మెంబర్ జిల్లా మహేష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టిపల్లి నాగరాజు,మాదాసు నరసింహ,గిల్లి మల్లేషు, గడ్డం సత్తయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి సుభానుద్దీన్, గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమ కోసం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలతోపాటు, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ దొంగలపార్టీ అని, వారి పాలన దోపిడీ పాలన అని అన్నారు. 25 కోట్లతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. 12 కు 12 వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, ఎన్నికల ఇన్ ఛార్జ్ సంధ్యారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా నాయకులు డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి, సిపిఐ నాయకులు దామోదర్ రెడ్డి, చంద్రయ్య, అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించినజిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భువనగిరి మండలంలోని దివ్య బాల స్కూల్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ ను జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు,ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కౌంటింగ్ హాల్స్ ఏర్పాట్లు, టేబుల్స్ ఏర్పాటు, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, త్రాగునీరు, మరుగుదొడ్లు సదుపాయాలు, విద్యుత్ సరఫరా ఇతర మౌలిక వసతులను పరిశీలించారు.కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ కారక్ర మంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామలింగం సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి ఆశీర్వదించండి..

## పుర పోరు ప్రచారంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సుడిగాలి పర్యటన




కోదాడ, మేజర్ న్యూస్: కోదాడ మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపాలిటీలోని 10 వార్డులలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సుడిగాలి పర్యటన చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలో పెద్ద ఎత్తున నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయా వార్డుల్లో జరిగిన ప్రచారంలో మాట్లాడుతూ ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి అభివృద్ధిని కాంక్షించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మున్సిపాలిటీలు అభివృద్ధి జరుగుతుందని, ఇప్పటికే మున్సిపాలిటీలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఆ పనులు పూర్తి కావడంతో పాటు మరింత అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ కు తోడ్పాటు ఇచ్చి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, అల్తాఫ్ హుస్సేన్, ఎంఏ జబ్బార్ మాజీ ఎంపీటీసీ ఫయాజ్ తో పాటు ఆయా వార్డుల అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడికి నిరసనగా ర్యాలీ




కోదాడ,మేజర్ న్యూస్: కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా శనివారం డబ్బు పంపిణీ జరుగుతున్న దృశ్యాలను వీడియోల రూపంలో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై అభ్యర్థుల అనుచరులు దాడికి నిరసనగా కోదాడ పట్టణంలో జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు వీడియోలు తీస్తుండగా అడ్డుకునేందుకు కొందరు దుండగులు దాడి చేసి భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులు ముక్తకంఠంతో అన్నారు.ఈ ఘటనకు నిరసనగా బాధిత జర్నలిస్టులు కోదాడ పోలీస్ స్టేషన్ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు అని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఎన్నికల వేళ జర్నలిస్టులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో ప్రింటు మీడియా ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీ లో ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే



హాలియా, మేజర్ న్యూస్: హాలియా మున్సిపాలిటీలోని ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నకిరేకంటి అన్నపూర్ణ సైదులు ని భారీ మెజార్టీతో గెలిపించాలనినాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయ వీర్ 2వార్డు ప్రజలను కోరారు. అదే విధంగా అక్కడ ఉన్న సమ స్యల నుతక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎనిమిదో వార్డు మీ ఆడబిడ్డగా అవకాశం ఇవ్వండి



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:యాదగిరిగుట్ట 8 వ వార్డు లో రాకూరి లావణ్య ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం మీడియా లో మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ వార్డు లో సమస్యలు తెలుసుకోవడం జరిగింది. వార్డు లో ప్రజలు రాకూరి లావణ్య పట్ల ప్రేమను వ్యక్తం చేస్తూ మీ లాంటి వాళ్ళు ముందుకు రావడం సంతోషాన్నిచ్చింది అన్నారు. తాను నాయకురాలు కాదు సేవకురాలుగా ముందుకొస్తున్న అన్నారు. గత పాలకులు పరిష్కారం గా ఉంచిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎన్నికలు ఉన్నపుడు మాత్రమే కాదు నిరంతరం మీకు అందుబాటులో ఉంటూ మీ సేవను చేసుకుంటామని మనకు మనంగా మీ ఇంటి ఆడ బిడ్డ గా అవకాశం కల్పించగలరు అని అన్నారు. ఈ ప్రచారం లో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సదానందం , బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామి గారు, మెరుగు చంద్రశేఖర్, కందగట్ల శ్రీనివాస్ , పల్లపు సత్తెమ్మ,మిరుదొడ్డి లక్ష్మీ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడికి ఖండన



కోదాడ, మేజర్ న్యూస్:కోదాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను మద్యం, ధన ప్రలోభాలతో ప్రభావితం చేస్తున్న కాం గ్రెస్ నాయకుల అక్రమా లను వీడియోల్లో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై విచక్షణ కోల్పోయి, అధి కార మదంతో కాంగ్రెస్ గూండాలు బహిరంగంగా దాడి చేయడం అత్యంత హేయమైన, నీచమైన చర్య అనిప్రజలకు నిజాలు తెలియకూడ దనే భయంతో మీడియా గొంతు నొక్కే ప్రయత్నమే ఈ దాడి అని, జర్నలిస్టుల పై జరిగిన ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను డిమాండ్ చేశారు.

## హాలియా మున్సిపాలిటీలో ప్రచారం చేసిన ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి



హాలియా, మేజన్ న్యూస్: నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం లోని,హాలియా పట్టణ కేంద్రంలోమున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మంద విజయలక్ష్మి నర్సిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కోరినారు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,పట్టణ ప్రజలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా సభ్యులు మరియు పట్టణ నాయకులతో కలిసి ఇంటి ఇంటికి ప్రచారం చేస్తూ మంద విజయలక్ష్మి నర్సిరెడ్డికి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ అభ్యర్థించారు.

## బిజెపి అభ్యర్థులను గెలిపించాలి



మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ ఎన్నికల ఇన్ ఛార్జ్ డాక్టర్ సమత కోరారు. శనివారం మోత్కూరు పట్టణంలోని పోతాయిగడ్డ, అంబేద్కర్ చౌరస్తా తో పాటు పలు వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోత్కూర్ మున్సిపాలిటీకి ఎన్ని నిధులు వస్తున్నాయో ప్రజలకు వివరించారు. 12 వార్డులలో తమ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సమావేశంలో బిజెపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కడియం రామచంద్రయ్య, నాయకులు కొంతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని వినతి పత్రం అందజేత

తుంగతుర్తి, మేజర్ న్యూస్:




తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్షల ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ సంఘం అసిస్టెంట్ సెక్రెటరీ కయీమ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తుంగతుర్తి ప్రాంతంలో సరైన వసతులు లేవనే సాకుతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను వేరే ప్రాంతానికి తరలిస్తామంటే ఊరుకునేలేదని హెచ్చరించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు నూతన ప్రభుత్వ భవనాన్ని మంజూరు చేయాలని సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మల్లెపాక సాయిబాబా, తడకమళ్ళ రవికుమార్, గొపగాని రమేష్, నారాయణదాసు నాగరాజు, ఉప్పుల నాగమల్లు బొజ్జ సాయికిరణ్, సాయి కృష్ణ , మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క కు వినతిపత్రం అందజేత



చిట్యాల,మేజర్ న్యూస్: చిట్యాల మండ లం పెద్దకాపర్తి గ్రామ అభివృద్ధికి సహకరించాలని శనివారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ను కలిసి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ కాటం వెంకటేశం వినతిపత్రం అందజేసిన వారిలో ఉప సర్పంచ్ ఒర్సు సైదులు ,వార్డు సభ్యులు ఏర్పుల కురు యాదయ్య, నాగరాజు, నవ్యశ్రీ పాల్గొన్నారు.

## రైతులు మొబైల్ యాప్ ను సులభంగా పొందవచ్చు

మోత్కూర్,మేజర్ న్యూస్: రైతులు మొబైల్ యాప్ ను సులభంగా పొందవచ్చునని ఈ యాప్ ఉపయోగించి బుకింగ్ ద్వారా యూరియాను సులభంగా పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి వి కీర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరియా బుకింగ్ పూర్తి చేయడానికి పట్టాదారులు కౌలుదారులు, అర్హులని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధి

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**మోత్కూర్, మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ హయాంలోనే మోత్కూర్ మున్సి పాలిటీ అభివృద్ధి చెందిందని తుంగతుర్తి మాజీఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్అన్నారు. శనివారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోవడం శోచనీయమని అన్నారు. తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల శిలాఫలకాలు తొలగించి వారి శిలాఫలకాలు ఏర్పాటు చేసుకోవడమే తప్ప రెండున్నర సంవత్సరకాలంలో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదన్నారు. ఎమ్మెల్యే మందుల సామేల్ కొడుకు, అల్లుడు పెత్తనాలతో అరాచకం సృష్టిస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకునే ఘోరమైన స్థితికి దిగజారాడన్నారు. మంచి రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తులకు బీఫామ్ ఇవ్వకుండా వారికి అన్యాయం చేశారన్నారు. 11 వార్డులలో పోటీ చేస్తున్న తమ బిఆర్ఎస్ అభ్యర్థులతో పాటు, 8వ వార్డులో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే 100% మీకోసం పనిచేస్తారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోడలకు సున్నాలు వేసే వాడని, ఇప్పుడు ప్రజలకు సున్నాలు పెడుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భయభ్రాంతులకు గురి చేసినట్లయితే సహించేది లేదని హెచ్చరించారు. మోత్కూర్ మరింత అభివృద్ధి చెందాలంటే తమ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అరాచకాలు డైరీలో వ్రాసి పెట్టుకుంటున్నట్లు రెండు సంవత్సరాల తర్వాత బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, అధికారం లోకి రాగానే వారి అరాచకలను అరికట్టనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకమును ప్రవేశపెట్టి, పురుషులకు టికెట్ రేట్లు డబుల్ చేసి దోచుకుంటున్నారని ఆరోపించారు. మరోసారి మోసపోవద్దని కోరారు. మెజార్టీ వార్డులు గెలిచినట్లయితే మోత్కూర్ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికలు ఇంచార్జ్ నేవూరి ధర్మేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు తీపిరెడ్డి మేఘారెడ్డి, సిహెచ్ మహేంద్ర నాథ్, కొణతం యాకూబ్ రెడ్డి, బయ్యని పిచ్చయ్య, పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, గజ్జి మల్లేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్, బాలరాజు, బొల్లు యాదగిరి, అభ్యర్థులు, మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 34 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ఎస్ సాజిద్ ఖాన్ గెలుపు కొరకు ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ 34 వార్డులో ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సన్న బియ్యం అందించడంతోపాటు, నూతనంగా రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మఇండ్లను అందజేసింది అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ పేదల అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు విజయాన్ని అందించాలని కోరారు. అభ్యర్థి ఎస్ ఎస్ సాజిత్ ఖాన్ మాట్లాడుతూ వార్డులో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వారు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తానన్నారు. తనకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో విద్యా రెడ్డి, తండు శ్రీనివాస్, సాజిద్(నీడ్స్), ఎస్.కె అహ్మద్ దారోజ్ భాగ్యరాజు, ఎస్.కె జావిద్ ఎస్ కే జానీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న పల్లెర్ల



**మోత్కూరు, మేజర్ న్యూస్:** స్పష్టమైన హామీలు, సేవ చేసే చిత్తశుద్ధితో ఒకటో వార్డుకు చెందినకాంగ్రెస్ అభ్యర్థి పల్లెర్ల వెంకన్న ప్రచారంలో దూసుకెళ్తున్నారు. వార్డు ప్రజలు ఆదరిస్తూ స్వాగతం పలుకుతున్నారు. తాను గెలిచిన తర్వాత చేయనున్న అభివృద్ధి పై ఓటర్లకు వివరిస్తూ ప్రచా రాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజాసేవయే ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు. యువత నుంచి వృద్ధుల వరకు వెంకన్నను ఆదరించడం పట్ల తాను సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని, సమస్యల పరిష్కారంలో ముందుంటానని అన్నా రు. ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని, వార్డులో మౌలిక వసతులను కల్పించనున్నట్లు, చేయనున్న అభివృద్ధి పనుల గురించి వివరిం చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఆశీర్వదించి చెయ్యి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## జెరిపోతుల సత్యనారాయణను గెలిపించండి



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ 6,7వార్డుల అభ్యర్థుల గెలుపు కోసం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శనివారం విస్తృతంగా పర్యటించారు. 6వ వార్డ్ వెంకటాపురంలో జరిగిన కార్యక్ర మంలో జెర్రీపోతుల సత్యనారాయణ చెయ్యి గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారీటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటపూరం పరిధిలో ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వార్డులో ఉన్న విద్యుత్తు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంతో పాటు, సిసి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపడతామని స్పష్టం చేశారుజెర్రీపోతుల సత్యనారాయణ ను గెలిపిస్తే అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టి, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాటీ మాధవరెడ్డి, సాగర్ రెడ్డి ,సిపిఎం నాయకులు అవిశెట్టి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం..

**నూతనకల్, మేజర్ న్యూస్:** అక్షర ఫౌండేషన్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కామునిపల్లి విద్యాసాగర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ జిల్లా అందత్వ నివారణ కమిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల కంటి సమస్యల కు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఉచిత ఆపరేషన్ తో పాటు భోజన వసతి,రవాణా సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారు తమ ఆధార్ కార్డు,రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకురావాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉపాధ్యాయునికి దేహ శుద్ధి చేసిన గ్రామస్తులు.
## దర్యాప్తు ప్రారంభించిన చింతపల్లి పోలీసులు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపం చాయతీ లోని వెంకటేశ్వర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు మద్యం సేవించి రావడమే కాకుండా విద్యార్థినిలపై అసభ్యంగా ప్రవర్తించిన కారణంగా విద్యార్థిని ల బంధువులు వచ్చి దేవ శుద్ధి చేశారు..వి ద్యా బుద్ధులు చెప్పవలసిన వాడే ఇలాం టి చర్యకు పాల్పడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎంఈఓ నిరుడు.అంజయ్య వివరణ. ఇక్కడ జరిగిన సంఘటన పట్ల పై అధికారులకు ,పోలీసు వారికి తగిన సమాచారం పంపిస్తానని ఆయన అన్నారు.

## పురం సుభాష్‌కు ఘన నివాళులు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన మాజీ జర్నలిస్ట్ సోదరుడు పురం సుభాష్ అకాల మరణంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, వార్డు సభ్యులు బకరం జనార్ధన్ పరామర్శించి, 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పివిసి న్యూస్ ఛానల్ చైర్మన్ సంతోష్ కుమార్, సత్యనారాయణ, రాధారపు రమేష్, చింత లక్ష్మణ్, గర్దాసు వెంకటేశ్వర్లు, శాంతి కుమార్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీ 9వ వార్డులో వాకిటి ఇంటింటి ప్రచారం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా బొంతుల నర్సింగ్ రావు బరిలో నిలవగా 9వార్డు ఇన్చార్జిగా వాకిటి అనంతరెడ్డి శనివారం వార్డులోని ప్రతి ఇంటి ఇంటికి కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించి వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సహకరించాలని ఓటర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ పనుమటి అరుణ,వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థి కొలుపుల వివేకానందను గెలిపించండి



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్న అభ్యర్థి నీ ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర పార్టీ కార్యదర్శి జాన్ వెస్లీ, బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు. శనివారం భువనగిరి పట్టణంలో ఆరవ వార్డు హనుమాన్ వాడ, జగ్గయ్య నగర్ లో సిపిఐ ఎం అభ్యర్థి కొలుపుల వివేకానంద గారిని గెలిపించాలని కోరుతూ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి కొలుపుల వివేకానంద గెలుపు కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రసం గించారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రమజీవుల కోసం పోరాడే వ్యక్తి వివేకనంద అందరికి సుపరిచితుడు అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటినుండి కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి కార్మికుల, కర్షకుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నందుకు యత్నిస్తుందన్నారు. కాంగ్రెస్ 2023లో 6 గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలపై అనేక భారాలు మోపుతూ దేశాన్ని రాష్ట్రాన్ని కార్పొరేట్ చేతులకు కట్టబెట్టు తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నది కష్టజీవులు అందరు ఐక్యంగా ఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మీ వార్డు లోని సమస్యలు పరిష్కరించాలంటే పేద ప్రజల గురించి తెలిసిన కమ్యూనిస్టు నాయకుడు, పట్టణంలోని సమస్యల వార్డులోని సమస్యల గురించి అధికారుల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లికృషి చేస్తాడన్నారు. కొలుపుల వివేకానంద ను గెలిపించే విధంగా ఆరోవ వార్డ్ ప్రజలందరూ కృషి చేయాలని కోరారు. చదువుకొని అనేక సమస్యలపై అవగాహన ఉన్న వివేకానందును గెలిపించిమీ సమస్యల పరిష్కారం కోసం గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి పాండు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, జిల్లా కార్యదర్శి లౌడియా రాజ్, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్,రాష్ట్ర రైతు సమన్వయ అధ్యక్షులు కొలుపుల అమరేందర్,పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ తుమ్మల పాండు, బిఆర్ఎస్ పట్టణ నాయకులు ముల్కలపల్లి సత్యానారాయణ, గంటేపాక బిక్షపతి, నీలశ్రీనివాస్, సిపిఎం పట్టణ నాయకులు గద్దె నరసింహ, సంగు నరేందర్, గంధమల్ల మాతయ్య, వనం రాజు, బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, బర్ల వెంకటేష్, వోల్దాస్ అంజయ్య, చింతల శివ, సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, సిపిఎం జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, కొండమడుగు నాగమణి, గునుగుంట్ల శీను, ఎదునూరు మల్లేష్, ఆరే విజయ్, అజయ్ సింగ్, పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతోపాటు ఉన్నత ఉద్యోగ అవకాశాలు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట: స్పందన డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రముఖ కంపెనీలలో ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందేలా శిక్షణను అందిస్తున్నట్లు జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రవి మహల్ లో స్పందన డిగ్రీ కళాశాల సౌజన్యంతో 11 ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో ఆ కళాశాల విద్యార్థుల కొరకు మెగా జాబ్ మేళా నిర్వహించారు.గత సంవత్సరం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులతో పాటు ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న 350 మంది విద్యార్థులు పాల్గొనగా 78 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.వీరిలో 39 మంది అపాయింట్మెంట్ ఆర్డర్లు అందుకోగా, మరో 39 మంది సెలక్షన్ ఆర్డర్ లను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో డిగ్రీతో పాటు సాఫ్ట్ స్కిల్స్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి ద్వారానే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ అవకాశాలను లభిస్తాయని తెలిపారు.తమ కళాశాల విద్యార్థులకు ఐబీఎం బెంగళూరు వారి ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు శిక్షణను అందించినట్లు తెలిపారు.ప్రస్తుతం తమ కళాశాల విద్యార్థుల కొరకే నిర్వహించిన జాబ్ మేళాను వచ్చే సంవత్సరం అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొనేలా అవకాశం కల్పిస్తామని తెలిపారు.టెక్ మహీంద్రా, విప్రో, సిస్ టెక్, ఇన్నోవ్ సొల్యూషన్స్, క్వె స్ వంటి ప్రముఖ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నట్లు తెలిపారు.అనంతరం ఆయా కంపెనీల ప్రతినిధులు విద్యార్థులు పెంపొందిం చుకోవాల్సిన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు, కళాశాల డైరెక్టర్లు పులి అచ్యుతరామ శర్మ, వేణు, వాసుదేవరావు, శ్రీనివాస రెడ్డి, నాగిరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్ఆర్ మేనేజర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుప్రాధాన్యత పై అవగాహన ర్యాలీ




**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూరు పురపాలక సంఘ పరిధిలో రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ ఓటర్ల కు ఓటు యొక్క ప్రాధాన్యత పై స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మహిళలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.కూడలి లో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి సురేష్, జిల్లా సహాయక ఎన్నికల అధికారి, కమిషనర్ కె సతీష్ కుమార్, సీఐ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి హేమంత్ కుమార్, సిడిపిఓ యామిని, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి అందుబాటులోకి యూరియా బుకింగ్ మొబైల్ యాప్

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈ ఫర్టిలైజర్ యూరియా యాప్ అనేది మన జిల్లాలో ఆదివారం నుండి అమలు లోకి వస్తుంది.మీ మొబైల్ నెంబర్ ను ఉపయోగించి రైతులు యూరియా బుకింగ్ అప్ లో సులభంగా లాగిన్ అవ్వవచ్చు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యా గులో ప్రస్తుత స్టాక్ ను ఎవరైనా తనిఖీ చేయవచ్చు. యూరియా బుకిం గ్ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు ఆర్వోఎఫ్ ఆర్ పట్టాదారులు నాన్ పట్టా రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు . మీ గుర్తింపును నిర్ధారించడానికి , బుకింగ్ సురక్షితం చేయడానికి మీ పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ కు ఒక వన్ టైం పాస్వర్డ్ పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు. మీ బుకింగ్ విజయవంతంగా పూర్తి అయిన తర్వాత మీరు రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది. మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడు తుంది. పంపిణీ సమర్థవంతంగా నిర్వహించడానికి మీ సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్లునిర్దిష్ట విరామాలతో బహుళవిడతలుగా విభజించబడ తాయి. జిల్లాలోని ఏదైనా రిటైలర్ లేదా పి పిఏసిఎస్ నుండి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం మీకు ఉంది. మీరు మీ మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చు. దయచేసి గమనించండి సాగు ట్యాబ్లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చ డానికి వీల్లేదు.బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యా క్టివ్ గా ఉం టుంది ఆ తర్వాత ఉపయోగించకపోతే స్టాక్ను తిరిగి సిస్టంలోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటోమేటిక్గా గడువుముగుస్తుంది. రైతులు గమనిం చాల్సింది ఏమనగా రేపటినుండి యూరియా కేవలంఆప్ద్వారామాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది .భౌతికంగా యూరియా డిస్ట్రిబ్యూషన్ జరగదు.

## జనసేన పార్టీ అభ్యర్థి బీర కాయల లత దేవేందర్ ప్రచారం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**మున్సిపాలిటీ ఎన్నికలలో 19వ వార్డులో జనసేన పార్టీ అభ్యర్థి బీర కాయల లత దేవేందర్ ముమ్మర ప్రచారం నిర్వహించారు.ముఖ్యఅతిథి గా జనసేన పార్టీ నల్గొండ ఉమ్మడి జి ల్లాఅధ్యక్షుడు మేకల సతీష్ రెడ్డి ప్రచారంలో పాల్గొనడం జరిగింది.వారు మాట్లాడుతూ...కౌన్సిల్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి తోడ్పడతానని వార్డును అన్ని రంగాలలో ముందు కు తీసుకెళ్తానని అన్నారు.అన్ని పార్టీలకు అధికారం ఇచ్చాం ఒక్కసారి జనసేన పార్టీ అభ్యర్థిగా తననుగెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు జనసేన పార్టీ నాయకులు. కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రచారం



**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్:**మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ అవార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ మజహర్ బబ్లు విస్తృత ప్రచారం నిర్వహించి వార్డు మొత్తం సుడిగాలి పర్యటన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు ఆదరించి ఒక్కసారి అవకాశం ఇచ్చిచపాతీ రోలర్ గుర్తు సీరియల్ నెంబర్ 4పై అత్యధిక ఓట్లు వేసి తమను భారీ మెజార్టీగా గెలిపించాలని, కోరారు

## సోమేశ్వర స్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ



**నల్గొండ(గట్టుప్పల్), మేజర్ న్యూస్:** గట్టుప్పల్ మండలంలోని అంతంపేట సోమేశ్వర స్వామి జాతర పోస్టర్ ను శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 22,23,24 తేదీలలో జరిగే సోమేశ్వరాలయ జాతరలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరా రు, ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె( ఐ జే యు )జిల్లా అధ్యక్షుడు గార్ల పాటీ కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు చందా వెంకటేష్,మాధగోని వెంకటయ్య, పూసపాటి శంకరప్ప,పోసిరెడ్డి రామిరెడ్డి

# సబ్సిడీ యంత్ర సామాగ్రిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
ఉద్యాన శాఖ ఆద్వర్యంలో ఈ ఆర్థిక సం. 2025-26 గాను అమలు పరుస్తున్నఎం ఐ డి హెచ్ పథకంలో ఉద్యాన యాంత్రికరణ విభాగం లో పవర్ టిల్లర్స్, పవర్ వీడర్స్, బ్రష్ కట్టర్స్, స్ప్రేయర్స్ మరియు మిని ట్రాక్టర్లను 40% / 50% సబ్సిడీ పై రైతులకు సరఫరా చేయుటకు ఈ క్రింది విధంగా అందుబాటులో ఉన్నవి. పవర్ టిల్లర్స్ ఎస్టి 01 నెంబర్ ఇతర పెద్ద రైతులు 5 ఎకరాలకు మించి 03 ఎన్ ఓ ఎస్పవర్ వీడర్స్ జనరల్ 01 నెంబర్.చిన్న సన్న కారు రైతులు ఎస్సీ 02 ఎన్ ఓ ఎస్ఇతర పెద్ద రైతులు 5 ఎకరాలకు మించబ్రష్ కట్టర్ జనరల్ 04 ఎన్ ఓ ఎస్. చిన్న సన్న కారు రైతులు ఎస్సీ 05 ఎన్ ఓ ఎస్ ఎస్టి 04 ఎన్ ఓ ఎస్, ఇతర పెద్ద రైతులు 5 ఎకరాలకు మించి 05 ఎన్ ఓ ఎస్పవర్ నాప్సాక్ స్ప్రేయర్స్ జనరల్ - 02 ఎన్ ఓ ఎస్.చిన్న సన్న కారు రైతులు ఎస్సీ04 ఎన్ ఓ ఎస్ ఇతర పెద్ద రైతులు 5 ఎకరాలకు మించి12 ఎన్ ఓ ఎస్ మిని ట్రాక్టర్లు జనరల్ 01 నెంబర్ చిన్న సన్న కారు రైతులు ఎస్సీ 01 నెంబర్ ఎస్టీ 01 నెంబర్ఇతర పెద్ద రైతులు (5 ఎకరాలకు మించి 01 నెంబర్.జిల్లా కి కేటాయించిన లక్ష్యం తక్కువగా ఉన్నందున మొదట సంప్రదించిన రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గల రైతులు పూర్తి వివరాల కొరకు ఫిబ్రవరి 10 తేది లోపల సంబంధిత ఉద్యాన అధికారిని సంప్రదించి దర ఖాస్తును సమర్పించగలరు. చౌటుప్పల్, బొమ్మలరామారం, వలిగొండ, రామన్నపేట, నారాయణపూర్, పోచంపల్లి, అడ్డగుడూర్, మోత్కూర్ మండల రైతులు సంప్రదించవలసిన నెంబర్ 8977714175, కె. కవిత ఉద్యాన అధికారి ఆత్మకూర్, గుండాల, మోటకొండూరు, ఆలేరు, రాజాపేట, తుర్కపల్లి, బీబీనగర్ మండల రైతులు సంప్రదించవలసిన నెంబర్ - 8977714176, కె. స్రవంతి ఉద్యాన అధికారి . భువనగిరి, యాదగిరి గుట్ట మండల రైతులు సంప్రదించవలసిన నెంబర్ -8977714191, జి. స్నేహిత ఉద్యాన అధికారి ని సంబంధిత రైతులు సంప్రదించగలరు.

## మహిళా సాధికారికత, సంక్షేమమే లక్ష్యం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** కట్టవారిగూడెం గ్రామంలో మహిళల సాధికారత, సంక్షేమం,సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండలంలో మహిళ సంఘాల గ్రూపులకు సంబంధించి మండలం నుండి 21గ్రామ పంచాయతీలకు 10 లక్షల రూపాయలతో నిర్మించనున్నట్లు ప్రభుత్వం తీసుకుంటున్న మహిళలకు తమ సంఘాల ద్వారా సమావేశాలకు అవగాహన కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ఆలోచనతో ప్రభుత్వం ఈ భవనాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సర్పంచ్ కీత వెంకటేశ్వర్లు మరియు ఎంపీడీవో సరోజ ఎం పి ఓ ఇబ్రహీం, .తెలంగాణ మహిళా సంఘాల కార్యాలయం నిర్మాణ కార్యక్రమం అధికారికంగా ప్రారంభించబడింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేత వెంకటేశ్వర్లు మాజ ఎంపీటీసీ)బాల్దూరి సందీప్ ఉప సర్పంచ్ పట్టేటి హనుమంతరావు, వార్డు సభ్యులు, కీత వీరబాబు , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ గశీదే ఉపేందర్ రావు, సిపిఎం పార్టీ నాయకులు కామ్రేడ్స్ మీసాల మట్టయ్య గుడెపు లక్ష్మయ్య, మట్టయ ,గౌరవ గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాల్య వివాహాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి:సర్పంచ్ వెంకటయ్య



**చింతపల్లి, మేజర్ న్యూస్:** బాల్యవివాలు చేసే వారి పట్ల కఠినంగా ఉండాలని గోడకండ్ల సర్పంచ్. కాశగోని. వెంకటయ్య అంగన్వాడి టీచర్లకు సూచించారు.గోడ కండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో సిడిపిఓ సక్కుబాయి ఆదేశాల మేరకు గ్రామ బాలల పరిరక్షణ కమిటీ,ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ మీటింగ్, సుపోష దివస్ ఈవెంట్, అన్న ప్రాస న, అక్షరాభ్యాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలల హక్కుల గురించి, లింగ వివక్షత గురించి, బాల్య వివాహాలు గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గ్రామ సర్పంచ్ కాశగోని .వెంకయ్య, ఉప సర్పంచ్ మహమ్మద్ ఖలీల్ బెగ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుగుణ, హెల్త్ సూపర్ వైజర్ పద్మా, ఏఎన్ఎం సరిత, అంగన్వాడీ టీచర్లు యాదమ్మ, పారిజాత,లీలావతి, ప్రభావతి, స్వప్న, ఆయాలు బక్కమ్మ, ఆశలూ, తల్లులు, పిల్లలు తదితరులు ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి..



**నూతనకల్,మేజర్ న్యూస్:**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల లాభం కోసం 44 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తీసుకొచ్చిందని దీంతో హక్కులు కోల్పోయి కార్మికులు కట్టు బానిసలుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు నకిరేకంటి సంజీవ,రవి,సైదులు, వెంకన్న,మధు,శ్రీను పాల్గొన్నారు.

## కృషి సఖీలు రైతులకు మార్గ నిర్దేశంగా ప్రకృతి వ్యవసాయంపై కీలక పాత్ర పోషించాలి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) గడ్డిపల్లి,జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో, నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ ప్రాజెక్టు కింద కృషి సఖీలకు నిర్వహించిన ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం ఐదవ రోజు ముగింపు సమావేశంతో విజయ వంతంగా ముగిసిందని కేవీకే గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ. కిరణ్ తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి జి. నివేదిత, డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మా, డిఏవో కార్యాలయం, సూర్యాపేట జిల్లా వారు మాట్లాడుతూ, కృషి సఖీలు గ్రామ స్థాయిలో రైతులకు మార్గనిర్దేశం చేస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి కృషి సఖీల పాత్ర ఎంతో ముఖ్యమని, గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచాలని తెలిపారు.రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి కాలుష్యానికి గురవుతుందని, ప్రకృతి వ్యవసాయం ద్వారా భూ ఆరోగ్యంతో పాటు మానవ ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించవచ్చని తెలిపారు.ఐదు రోజుల శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన కృషి సఖీలకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పొందిన కృషి సఖీలు తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఏ కిరణ డి ఆదర్శ్ నేను సుగంది ఏ నరేష్ వ్యవసాయ అధికారులు కే మల్లారెడ్డి బి. భువనేశ్వరి మరియు 30 మంది కృషి సఖీలు పాల్గొన్నారు .

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో శనివారము జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లోని పదవ తరగతి విద్యార్థులకు బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, సర్పంచ్ ధీరావత్ వెంకటేష్ నాయక్ స్టడీ మెటీరియల్ అందచేశారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ రెవల్లీ అశోక్ , ప్రధానోపాధ్యులు గురునాధం , అమ్మఅదర్శపాఠశాల చైర్మన్ ఎర్ర అనిత ,నాయకులు పెద్దిరెడ్డి యాదగిరి ,వార్డు సభ్యులు ఎర్ర విక్రమ్ , మొగిలిపాక గోపాల్ , మేకల జంగారెడ్డి ,దీరావత్ మహేందర్ , ఉపాధ్యయులు వందన , యూసిఫ్,హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా.



**కోదాడ, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలరగా తనను గెలిపిస్తే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పోటీ చేస్తున్న చలపతి శివ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వార్డులో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబరకర శ్రీనివాస్, కందరబోయిన వీరస్వామి, వేలాద్రి, అంబటి కర్ర వెంకటేష్, రమేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన



తిరుమలగిరి, మేజర్ న్యూస్: తిరుమలగిరి మండలం రాఘవపురం గ్రామం లో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సర్పంచ్ దరావత్ చిరంజీవి నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎఈ మహేష్, స్థల ధాత కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్య దర్శి, ఉపసర్పంచ్,వార్డుసభ్యులు, సంఘబంధంసభ్యురాళ్లు, పాల్గొన్నారు.

## జల్ సేవ అంకలంపై అవగాహన...!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని మర్రిగూడ గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ అధ్యక్షతన జల్ సేవ అంకలంపై సమ్మర్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విలేజ్ వాటర్ అండ్ సానిటైజేషన్ నియామకం గురించి చర్చించారు. శుద్ధమైన నీటిని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పైప్లైన్ లీకేజి లు లేకుండా, వచ్చే వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవలని వారిని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాటర్ ,ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, తదితర పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

# 63 వీధిలైట్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే

**మునుగోడు,మేజర్ న్యూస్:** వీధి దీపాలను మంజూరు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అని కొంపల్లి గ్రామ సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ, శ్రీశ్రీశ్రీపార్వతి రామలింగేశ్వరస్వామి ఆలయం చైర్మన్ వెదిరె విజేందర్ రెడ్డి లు అన్నారు.శనివారం మండలం లోని కొంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరు అయిన 63 వీధి లైట్లను పాలక వర్గం సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15న జరగబోయే శ్రీశ్రీశ్రీ పార్వతి రామ లింగేశ్వరస్వామి (శివరాత్రి) జాతరను పురస్కరించుకొని కొంపల్లి గ్రామం లో విధి దీపాలను మంజూరు చేయమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళమన్నారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఏ జాతరను(శివరాత్రి) దృష్టిలో ఉంచు కొని,స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుపుకోవాలనే సదుద్దేశ్యంతో కొంపల్లి గ్రామానికి 63 వీధి దీపాలను (స్ట్రీట్ లైట్లు) మంజూరు చేయడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పునూతల స్వామి,వార్డు సభ్యులు జీడిమడ్ల ఇందిరమ్మ, జాల నర్సింహ,



జీడిమడ్ల మౌనిక, సూర శ్రీశైలం, జీడిమడ్ల మల్లయ్య, సంకు శంకర్ , దాము నర్సింహ, వడ్డేపల్లి దుర్గాప్రసాద్, జీడిమడ్ల, సైదులు, జీడిమడ్ల శంకర్, బోయపర్తి గణేష్, మొగుదాల శంభు, సూర శంకర్, అన్నాలపు అలివేలు పాల్గొన్నారు.

## ట్రంప్ -మోడీల దిష్టి బొమ్మలు దగ్ధం



**నాగారం, మేజర్ న్యూస్:** వ్యవసాయ ఉత్పత్తులపై, దిగుమతులపై ట్రంపు మోడీలు చేసుకున్న ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని నాగారం మండలం డి.కొత్తపల్లి జనగాం -సూర్యాపేట ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టి ట్రంప్,మోడీల దిష్టిబొమ్మలని ఏఐకేఎంఎస్ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్,డివిజన్ అధ్యక్షులు సంపత కాశయ్య మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై సుంకాలు పూర్తిగా రద్దు చేసుకున్న ఒప్పందం భారత వ్యవసాయ రంగానికి, రైతాంగానికి మరణ శాసనమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేటు సమస్యలకు లబ్ది చేకూర్చే విధంగా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు.అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందం వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పోలేబోయిన కిరణ్,జిల్లా నాయకులు భయం లింగయ్య, యానాల సుధాకర్ రెడ్డి,దోమలపల్లి గోవర్ధన్,ఏషబోయిన లింగయ్య,భూషబోయిన రమేష్, అమృతి,సంజీవ్,కలింగం, జానయ్య, భాస్కర్, శ్రీవిక్రమ్, సోమయ్య,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:**గ్రామంలో నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి రెండు చిన్న ట్యాంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఒక కుటుంబానికి రెండు నల్లా కనెక్షన్లు ఉంటే ఒకటి తొలగించడం జరుగుతుందని అన్నారు. పరిశుభ్రత ప్రణాళిక ప్రకారం చేయాలని, గ్రామ అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చూస్తామని అన్నారు. గ్రామ దేవతల దేవాలయాలకు పర్మినెంట్ గా విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తామని, మహిళా సంఘ భవన నిర్మాణం చేపడతామని పలు తీర్మానాలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, వార్డు సభ్యులు బాల హరీష్, నల్లరాజు, గుంటి రాజు, ధ్యాన బోయిన నవీన్, కారోబర్ ఎరుకల స్వామి గౌడ్ ,గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు ,మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి



**కోదాడ, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చిన వారి కష్టాలు పాలుపంచుకుంటా అని అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎర్నేని కుసుమ బాబు,వార్డు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు.కార్యక్రమంలోవిలాస కవి రమేష్ రాజు, కంబాల వీరబాబు, గంధం సోమశేఖర్, గంధం రాము, మహేష్,కొమ్ము వెంకటేష్, మామిడి పవన్, నారాయణ,నాగరాజు, నరసింహ,చింతల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి జాతర నూతన కమిటీ ఎన్నిక



**చింతలపాలెం మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి జాతర మహోత్సవాల సందర్భంగా శుక్రవారం నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. మార్చి 4వ తేదీ నుండి ఐదు రోజుల పాటు ఈ జాతర అత్యంత వైభవంగా జరగనుంది. దీంతో గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలో జాతర కమిటీ చైర్మన్గా కలగట్ల కోటిరెడ్డి, వైస్ చైర్మన్గా చెన్నకేశి వెంకయ్య యాదవ్, సెక్రెటరీగా చిలకల నాగార్జున్ రెడ్డి, ట్రెజరీగా మధిర శంకర్ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గోపిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నబోయిన వీర్రాజు, సాలే శివ, ఆవులూరి శ్రీనివాస్ రెడ్డిలను ఎంపిక చేశారు.కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుణ్ణం రమాదేవి నాగిరెడ్డి, ఆలయ వైస్ చైర్మన్ గుణ్ణం విజయ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెన్నకేశి ఎంకయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నూతన కమిటీ సభ్యులు కోరారు.

## స్మశాన వాటిక సమస్యపై సర్పంచ్, కార్యదర్శికి గ్రామస్తుల వినతి



**చింతలపాలెం, మేజర్ న్యూస్:** చింతలపాలెం గ్రామ నడిబొడ్డున నివాస గృహాల మధ్య ఉన్న విశ్వ బ్రాహ్మణుల స్మశాన వాటిక కారణంగా గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, చింతలపాలెం సర్పంచ్ కందుల రాంకోటిరెడ్డి మరియు గ్రామ కార్యదర్శికి యువకులు గంజి హనుమంతరావు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ, స్మశాన వాటిక గ్రామంలోని ఇళ్ల మధ్యలో ఉండటంతో చిన్నపిల్లలు అక్కడ ఉన్న సమాధులను చూసి భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. అదనంగా, స్మశాన వాటికకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత విశ్వ బ్రాహ్మణుల పెద్దలతో మాట్లాడి స్మశాన వాటికను గ్రామానికి దూరంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. అది సాధ్యం కాని పక్షంలో, కనీసం స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి గ్రామస్తులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు గెలుపు నల్లేరు మీద నడకే..



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు గెలుపు నల్లేరు మీద నడకేనని పలువురు నాయకులు అన్నారు. శనివారం పెద్ద ఎత్తున మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి రంగమ్మ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి ఒరుగంటి పాండు, సమన్వయకర్తలు ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, వాడపల్లి స్టాలిన్, గు దుగుంట్ల సాయి, మునగాల ధనలక్ష్మి, వెన్ను పుష్పావతి, గట్ల గౌతం, గంధం వెంకట సాయి, మునగాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పుల్లయ్య కు నివాళులర్పించిన బీసీ సంఘం



**మునగాల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోదండరాంపురం గ్రామంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ తండ్రి ఇటీవల పోలంపల్లి పుల్లయ్య అనారోగ్యంతో మరణించగా శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్ నాయుడు బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పోలంపల్లి సుధాకర్ గౌడ్ ను పరామర్శించి ధైర్యం నింపారు పోలంపల్లి పుల్లయ్య ఆశయాల కోసం పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పోలంపల్లి వీరేంద్ర గౌడ్ గిరిజన సంఘం నాయకులు బర్మావత్ సీతారాంసింగ్ నరేష్ సతీష్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**
**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ హనుమంత రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు

# మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరడం ఖాయం

**- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్**



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచి మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. శనివారం తిరుమలగిరి మున్సిపాలిటీ లోని 11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ఎల్సోజు గోవిందమ్మ రవీందర్ విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి గోవిందమ్మ రవీందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.? 11వ వార్డు అభ్యర్థిని గెలిపిస్తే, ఈ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, మున్సిపాలిటీలోనే ఒక ఆదర్శవంతమైన వార్డుగా మార్చే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం అని మున్సిపాలిటీలో గతంలో జరిగిన ప్రతి అభివృద్ధి పని బిఆర్ఎస్ ప్రభుత్వ మార్క్ అని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని గుర్తు చేశారు. అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలంతా ఐకమత్యంగా ఉండి గులాబీ జెండాను బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కల్లేట్లపల్లి ఉప్పలయ్య, శోభన్ బాబు, దూపాటి రవీందర్, సీతయ్య, చిల్లర చంద్రమౌళి, మంచినీళ్ల మహేందర్, వీరయ్య, శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ డైరెక్టర్‌కు ఘన సన్మానం



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని కొంపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కున్ రెడ్డి సుధాకర్ రెడ్డిని శనివారం వెదిరే పూలమ్మ ఫౌండేషన్ (వెదిరే బ్రదర్స్) ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్,గ్రామ ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులను క్రీడలలో ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ కొంపెల్లి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంలో సుధాకర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమన్నారు. గ్రామీణ నేపథ్యం ఉన్న క్రీడాకారుల యొక్క ప్రతిభను చదువుతో పాటు ఆటలలో కూడా వెలికితీయాలి అనే ధృఢ సంకల్పంతో సీఎం కప్ - 2025 2 వ ఎడిషన్ నియోజక వర్గ స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో పోటీలలో కొంపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని విద్యార్థులు,యువత మొదటి స్థానం సాధించడం అభినందనీయమన్నారు.అనంతరం మొదటి స్థానంతో పాటు, నియోజక వర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కొంపల్లి విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు తీసుకువచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కున్ రెడ్డి సుధాకర్ రెడ్డినీ పూలమాల వేసి, శాలువాతో సన్మానం చేశారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు, యువతకు ఉపాధ్యాయ బృందంతో పాటు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డాక్టర్ సంకు శంకర్,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గెలిపిస్తే2వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**-కౌన్సిలర్ అభ్యర్థి కడెం మల్లయ్య యాదవ్**



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో 2వ వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు ను ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడెం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం వార్డులోని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కొత్తగట్టు మల్లయ్య యాదవ్, చేను శ్రీనివాస్, సత్యనారాయణ, ఈశ్వర్, మూల రమేష్ రెడ్డి, కడెం పద్మ, బేతు ఉమా, పులిగిల్ల భిక్షం పాల్గొన్నారు.




చండూర్ సీఐ ఆదిరెడ్డికి సూర్యా డైరీ అందజేస్తున్న సూర్య నేటి దినపత్రిక జర్నలిస్ట్ సునీల్ కుమార్ రాయల్

## స్థానికురాలిని అవకాశం ఇవ్వండి..
## ఎల్గూరి ఇంద్ర వీరయ్య గౌడ్ ప్రచారం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** స్థానికురాలిని ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా అని కౌన్సిలర్ అభ్యర్థి ఎల్గూరి ఇంద్ర వీరయ్య గౌడ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 11వ వార్డు రాయన్ గూడెం లో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి తో పాటు గడపగడపకు ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజల మద్దతు ఇచ్చి తనని గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్, సీపీఎం, టిఆర్పి పార్టీలు మద్దతు ఇచ్చినట్లు ప్రజలందరూ మద్దతు ఇచ్చి పండ్ల బుట్ట గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డును దత్తత తీసుకుంటా



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** 14వ వార్డును దత్తత తీసుకుంటానని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పంతంగి దశరథ గెలుపు కొరకు, గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. 14వ వార్డులో సమస్యలు చాలా ఉన్నాయని అన్నారు. ఈ వార్డులో ముఖ్యంగా వర్షం వస్తే నీళ్లు ఇండ్లలోకే వస్తున్నాయని దానికి శాశ్వత పరిష్కారం చూపుతా నని అన్నారు. సిసి రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ నిర్మాణం, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీరు అందేటట్లు చేస్తానని అన్నారు. కాంగ్రెస్ కు సంబంధించిన కౌన్సిలర్ అభ్యర్థి గెలిస్తే వార్డు ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. నూతనంగా రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోదాల రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజేష్ నాయక్, పాండు నాయక్, లింగంపల్లి సృజన్, వరిపల్లి శంకర్, వరిపల్లి లక్ష్మయ్య, ఉమేష్, వెంకటేష్, కృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయం



**పాలకీడు, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పాలకవీడు మాజీ జడ్పిటిసి మాలోతు మోతిలాల్ నాయక్ హుజూర్నగర్ పట్టణంలోని 9వ వార్డు ఎన్నికల ప్రచార సభ కార్యకర్తల సమన్వయ సమావేశంలో పాల్గొని మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆశీస్సులతో 9వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయుచున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధనమ్మ గెలుపుకు కృషి చేయాలని రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు వార్డు అభివృద్ధి చెందాలి అంటే మన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని తొమ్మిదో వార్డ్ ఇంచార్జ పాలకీడు మాజీ జడ్పిటిసి మాలోతు మోతిలాల్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ ప్రముఖులు మొదలైన వారు పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# 12న జరిగే సార్వత్రిక సమ్మెకు ఐద్వా సంపూర్ణ మద్దతు

## ఐద్వా జాతీయనాయకురాలు మల్లు లక్ష్మి

**మిర్యాలగూడ, మేజర్, న్యూస్:** ఈనెల 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె కు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం సంపూర్ణ మద్దతి స్తుందని ఆ సంఘం జాతీయ జాతీయ కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం మహిళా వ్యతిరేకవిధానాలకుపాల్పడుతూ మనువాదాన్ని ప్రజలపై రుద్దాలని చూస్తుందన్నారు. కార్మిక చట్టాలను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్లను ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని దీనిని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కొనసాగించకుండా వి బి రామ్ జి రామ్ పేరుతో గ్రామీణ కూలీలకు పొట్ట కొట్టే విధంగావ్యవహరిస్తుందన్నారు. గతంలో పథకానికి రూ.3లక్షల కోట్లు కేటాయించగా నేడు వాటిని తగ్గించి 95 కోట్లు మాత్రమేకేటాయించిందన్నారు. పథకంలో ఎక్కువగా మహిళలున్నారని పథకానికి అవసరమయ్యే నిధుల కేటాయిం పులో వివక్ష చూపుతుందన్నారు. రాష్ట్రం 40శాతం భరిస్తే కేంద్రం 60 శాతంభరిస్తుంది అన్న విధానం తప్పని విమర్శించారు. ఐద్వా పోరాటం వల్లనే ఆస్తిలో మహిళలకు హక్కు, లైంగిక వేధింపు చట్టం నిర్భయ లాంటి చట్టాలు వచ్చాయని ఇవన్నీ పోరాట ఫలితాలన్నారు. బిజెపి ప్రభుత్వం నిందితుల పక్షాన నిలబడి మహిళలను అవమానించే విధంగా వ్యవహరిస్తుందన్నారు. కాలం చెల్లిన మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అదేవిధంగా రాజ్యాంగాన్ని కూడా మార్చాలని చూస్తున్నట్టున్నారన్నారు. చదువుకునే పసిపిల్లల మనసులు మార్చేందుకే భగవద్గీతను పాఠ్యాంశంగా చేస్తున్నారని ఇది ఒకరకంగా మతోన్మాదాన్ని పెంచడమేనన్నారు. విద్యా విషయంలోనూ సరిపోను




బడ్జెట్ ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల్లో ల్లో ఏ ఒక్కటీ అమలు చేయటం లేదని కేవలం ప్రతిపక్షాలను దురుసు మాటలతో దూషించటం తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఏమి చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ ఇవ్వకపోతే ఉద్యమాలు చేయటం తప్పదన్నారు. ఐద్వా నల్లగొండ జిల్లా కార్యదర్శి ప్రభావతి మాట్లాడుతూ చట్టాలు ఎన్ని వచ్చిన మహిళలకు అన్యాయం జరుగుతుందని వాటిపై ఉద్యమించక తప్పదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని బేటి పడావో బేటి బచావో అనే నినాదం ఎటు పోయిందని విమర్శిం చారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టారు కానీ బస్సుల సంఖ్య పెంచకపోవడం సముచితం కాదన్నారు. సంఘాలకు వడ్డీ లేని రుణాలు కేటాయించ లేదని విమర్శించారు. సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు.గోవర్ధన పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి కళ్యాణం



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి 25వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య అంగరంగ వైభవంగా జరిగింది పండితుల ఆశీర్వచనాలు సన్నాయి వాయిద్యాల నడుమ అర్చక బృందం కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు కళ్యాణోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శ్రీ మత్స్యగిరిగుట్ట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి కొండల్ రెడ్డి సమర్పించారు విగ్రహాల దాత సామ బాల్ రెడ్డి కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులు గోవింద నామ స్మరణతో ఆలయం మార్మోగింది అనంతరం కొడితాల అలివేలు అశోక్ గుప్తా దంపతులు కొణితల శ్రీకాంత్ నిమిషా దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర నిర్వహించారు గ్రామ యువకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి విగ్రహ దాత సామ బాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సామ నర్సిరెడ్డి ధర్మకర్తలు వాకిటి గంగిరెడ్డి వాకిటి శ్రీనివాస్ రెడ్డి వాకిటి వెంకట్ రెడ్డి గుంటోజు యాదాచారి సామ నవీన్ రెడ్డి పిన్నింటి ధర్మారెడ్డి మాద సోమయ్య గౌడ్ ఆవుల అనిల్ యాదవ్ మీసాల కృష్ణ నాయకులు పులిపల్పుల రాములు గౌడ్ నరసింహ గ్రామ ప్రజలు యువకులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆరోగ్యానికి పెద్ద అడుగు

## కొక్కిరేణిలో ఉచిత క్యాన్సర్, కంటి పరీక్షల శిబిరం
## -ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే. లక్ష్మణ్

**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డాక్టర్ పోటు పుల్లయ్య స్మారక వివేకానంద వైద్యశాల ఆధ్వర్యంలో, ఈసీ రామ్మూర్తి హెల్త్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు కంటి పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే. లక్ష్మణ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అవసరమని, ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.అలాగే, కొక్కిరేణి గ్రామంలో ఇంతటి మహత్తరమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టిన డాక్టర్ పోటు పుల్లయ్య స్మారక వివేకానంద వైద్యశాల నిర్వాహకులు మరియు ఈసీ రామ్మూర్తి హెల్త్ ఫౌండేషన్ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ



ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వస్తున్న సేవా సంస్థలను ప్రభుత్వం కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. పిడెం వెంకట రమణ, ఎక్కా చంద్రశేఖర్, సోమలత, ఇతర రాజకీయ ప్రముఖులు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా అనేక మంది గ్రామస్తులు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని అవసరమైన సూచనలు పొందారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

## హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలి



**మాడ్గులపల్లి మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ ను ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని మాడ్గులపల్లి ఎస్ఐ ఎస్. కృష్ణయ్య అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలంగ జలపురం,నల్లగొండ కుక్కడం రైల్వే, స్టేషన్ పక్కన త్రిపురారం రోడ్ లోని రాష్ట్ర ప్రభుత్వ (ఇన్వెస్టర్ గోజన్స్)తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ పౌర సరఫరాల సంస్థ సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ద్విచక్రవాహనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, పౌర సరఫరాల సంస్థ, గజలాపురం సహకారంతో హమాలి కార్మికులకు గిడ్డంగుల సిబ్బందికి అందించిన హెల్మెట్లను ఎస్ఐ ఎస్ కృష్ణయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించి సురక్షిత ప్రయాణం చేసి గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాల నుండి తమ ప్రాణాలను కాపాడేందుకు హెల్మెట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా ప్రయాణ సమయంలో హెల్మెట్ ను ధరించి తమను తాము ప్రమాదాల నుండి రక్షింపబడా లన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ పౌర సరఫరాల సంస్థ గోదాముల సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జన్యుపరమైన లోపంతో బాధపడుతున్న బాలుడి కోరిక తీర్చిన జనయేత్రి ఫౌండేషన్

## బాలీవుడ్ నటుడు సోనూసూద్ తో కలిపిన డా. మునీర్ అహమ్మద్ షరీఫ్

**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:**

హనుమకొండ కు చెందిన రాము -మనస దంపతులు పేద మధ్యతరగతి కుటుంబం రాము మానస ముద్దుల కుమారుడు పానుగోటి నిరంజన్ ప్రపంచంలోనే చికిత్స లేని జన్యుపరమైన లోపంతో బాధపడుతుండడం చుసిన తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. తమ బాధను ఎవరికీ చెప్పుకోలేక కన్న కొడుకు ఆరోగ్యం పరిస్థితిని చూస్తూ తమలో తామే లో లోపల కుంగి కృషించిపోతున్నారు. తల్లిదండ్రుల ఆవేదన చూసి చలించిన జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, సామాజికవేత్త సీనియర్ లెక్చరర్ చిలువేరు శంకర్, దేవిక ల ఆధ్వర్యంలో ఆ బాలుడి చివరి కోరికను తీర్చాలనే తపనతో అన్ని విధాల ప్రయత్నాలు చేసి బాలుడి చివరి కోరికను జనయేత్రి ఫౌండేషన్ తీర్చింది. జన్యుపరమైన వోపంతో రెండు కాళ్లు పనిచేయక కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఎప్పుడు ఏమవుతుందో అన్న విషయం తెలియక ఆ బాలుడు చివరి క్షణం వరకైనా మానవతావాదికరోనావిపత్కర పరిస్థితిలో ఎంతో మందిని కాపాడుతూ అందరి మన్నలను పొందిన విలక్షణ నటుడు సోనూసూద్ ను కలవాలని ఆయనతో మాట్లాడాలని తనపై ఉన్న ప్రేమను సోనుసూద్ కు తెలియజేయాలనే తపనతో ముంబైలో ఉన్న సోనుసూద్ ని కళ్లారా చూడాలన్న



బాలుడి చివరి కోరికను తీర్చారు. సోనుసూద్ తో ఆ బాలుడు మాట్లాడుతూ అతను నటించిన అరుంధతి సినిమాలోని ఒక డైలాగును వదలను బొమ్మాలి వదలను అంటూ హాస్యంతోసోనుసూద్ ముందు ప్రదర్శిస్తున్నప్పుడు ఆ బాలుడి కళ్ళల్లోఆనందాన్ని వెలకట్టలేనిదని ఆ బాలుడిని ఇక్కడి వరకు తీసుకుని వచ్చిన కుటుంబ సభ్యులు జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్ డా. మునీర్ అహ్మద్ షరీఫ్ , మదిహా ఫాతిమా, మునీబ్ షరీఫ్, సాధియా మెహక్ లను ప్రశంసించి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి మునీర్ అహ్మద్ షరీఫ్ సేవని రతిని కొనియాడారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మిర్యాలగూడ (వేములపల్లి)మేజర్ న్యూస్:**

వేములపల్లి మండలం మొల్క పట్నం గ్రామానికి చెందిన గంజి.పుల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి వేములపల్లి మండల అధ్యక్షుడు, మొల్కపట్నం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతురాలి అంత్యక్రియలు నిర్వహణకు గాను తక్షణ సహాయంగా రూ. 10.000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పందుల జానకి రాములు గౌడ్, నాయకులు కానుగు రాములు గౌడ్ జేరిపోతుల .గిరిబాబు, బారి లింగయ్య. వినోద్ రెడ్డి రాచూరి అర్జున్ నవీన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.